

రేపు సిఐటియు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- తిరుపతిటౌన్

సిఐటియు రాష్ట్ర నేత పర్సా సత్యనారాయణ జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని తిరుపతి యశోదానగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ విభాగాధినేత డాక్టర్ శ్రీధర్ బాబు, స్విమ్స్ సిఎంఓ డాక్టర్ మునస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని అన్ని యూనియన్ల కార్యకర్తలు, నేతలు రక్తదాన శిబిరాల్లో పాల్గొని రక్త దానం చేయడం ద్వారా పలువురికి ప్రాణ దాతలుగా మారాలని విజ్ఞప్తి చేశారు.

రా రండోయ్... చదువు'కొం'దాం..!

నేటి నుంచి తెరచుకోనున్న బడులు / ప్రైవేట్‌లో భారీగా ఫీజుల భారం / ప్రభుత్వ పాఠశాలలకు స్టూడెంట్ కిట్స్

'ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితం అంటే ఆనందిస్తున్నవారు, ప్రభుత్వ బడుల్లో ఉచితంగా విద్యను అందిస్తున్నా ఎందుకు పంపించరు?'... **సోషల్ మీడియాలో సూటి ప్రశ్న.**

'ప్రభుత్వ బడుల్లో ఉత్తమ మార్కులు వస్తున్నా, నాడు-నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు ఉన్నా, ప్రభుత్వ ఉద్యోగులు వారి పిల్లలను ఎందుకు ప్రభుత్వ బడులకు పంపించరు? వారి స్కూళ్లపై వారికే నమ్మకం లేదా..?' ... **సామాన్యుని ప్రశ్న**

ప్రజాశక్తి - తిరుపతి

బడి గంట మోగింది. చదువుకునే రోజులు, చదువు 'కొనే' రోజులూ ప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం నేటి నుంచి పాఠశాలలు తెరచుకోనున్నాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తరగతులు పున్ణప్రారంభం కానున్నాయి. దీంతో ప్రైవేటు స్కూళ్లలో చదివే పిల్లల తల్లిదండ్రులు ఒకరోజు ముందుగానే విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్స్, షూలు, పుస్తకాలు తదితర సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు. పెంచిన ఫీజులను ఫస్ట్‌టర్మ్ చెల్లిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ సంబంధించిన 'స్టూడెంట్' కిట్స్ చేరుకుంటున్నాయి. అలాగే బడిగంటతో పాటు 'వాటర్ బెల్' కూడా మోగించి విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాల్సి ఉంది. పాఠశాలల్లోనూ, కాలేజీల్లోని క్యాంటీన్లలో 'జంక్' ఫుడ్ లేకుండా పర్యవేక్షణ కట్టుదిట్టంగా ఉండాలి. అపుడే విద్యార్థులు ఆరోగ్యవంతమైన చదువులు చదవగలరు. ఈ విద్యా సంవత్సరం నుంచే 'పేరెంట్ టీచర్... హోం విజిట్' కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. టీచర్లు విద్యార్థుల ఇళ్లకు వెళ్లాల్సి ఉంటుంది. జూన్‌లో ఒకసారి, జనవరిలో మరోసారి పేరెంట్స్‌కు అనుకూలమైన వేళల్లో వారి ఇళ్లను సందర్శించాలి. విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచేందుకు సిద్ధం చేసిన ప్రణాళిక, బోధన తీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించాలి. జిల్లాలో మొత్తం 2,334 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 1817 ప్రాథమిక పాఠశాలలు కాగా, 194 ప్రాథమికోన్నత పాఠశాలలు. 323 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.

ఉమ్మడి జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులకు గాలమేస్తున్నాయి. ఆకర్షణీయమైన ప్రకటనలు, కరపత్రాలు పంచుతూ అడ్మిషన్లు తీసుకుంటున్నాయి. వేలల్లో డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. కొన్ని పాఠశాలలు అయితే అనుమతులు లేకపోయినా పిల్లలను చేర్పించుకుంటున్నాయి. ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్స్, టై, బెల్టు, షూ తదితర వాటిని యథేచ్ఛగా విక్రయిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. జిల్లాలో విద్యా వ్యాపారం జోరుగా సాగుతున్నా.. సంబంధిత శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులు తల్లిదండ్రులతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు జీవో నంబరు 1 ప్రకారం గవర్నింగ్ బాడీ సమావేశాలు నిర్వహించి ఫీజులను నిర్ణయించాల్సి ఉంటుంది. సమావేశ తీర్మానాల ప్రకారం పాఠశాలలు నడుచుకోవాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో ఎక్కడా గవర్నింగ్ బాడీ సమావేశాలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.


పులివర్తి నానితో నారా చంద్రబాబునాయుడు

తిరుమలలో బ్రహ్మణి, దేవాన్ష్, నారా భువనేశ్వరి

తిరుమలలో నారా లోకేష్

తిరుమలలో చంద్రబాబు కుటుంబం

ప్రజాశక్తి - తిరుమల

ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకార ఘట్టం ముగిసిన వెంటనే నారా చంద్రబాబునాయుడు కుటుంబంతో సహా తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు బుధవారం రాత్రి విచ్చేశారు. భార్య భువనేశ్వరి, కొడుకు నారా లోకేష్, కోడలు బ్రహ్మణి, మనవడు దేవాన్ష్‌తో పాటు నందమూరి బాలకృష్ణ కుటుంబ సభ్యులు వీరితో పాటు ఉన్నారు. టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి సెలవులో ఉన్న నేపథ్యంలో టిటిడి జెఈవో వీరబ్రహ్మం వీరికి ఘనంగా స్వాగతం పలికారు. సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత కుటుంబంతో కలిసి మొదటి పర్యటనగా తిరుమలకు విచ్చేశారు. టిడిపి శ్రేణులతో తిరుమలలో ఆప్యాయంగా పలకరించారు. గాయత్రి నిలయంలో రాత్రి బస చేయనున్నారు. గురువారం ఉదయం 7.15 గంటలకు కుటుంబంతో కలిసి శ్రీవారిని దర్శించుకుంటారు. అనంతరం తిరిగి రాజధాని అమరావతికి చేరుకుంటారు. తిరుమల

నేటి ఉదయం శ్రీవారి దర్శనం

చేరుకున్న సమయానికి వర్షం పడుతుండడంతో కుటుంబీకులందరూ గొడుగుల్లో బస కేంద్రాలకు వెళ్లడం కనిపించింది.

చంద్రబాబుకు ఘన స్వాగతం

నారా చంద్రబాబునాయుడుకు రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. బుధవారం రాత్రి 7.35 గంటలకు కుటుంబ సమేతంగా చేరుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు ప్రిన్సిపల్ సెక్రటరీ ఎండోమెంట్స్ కరికాల వలనన్, డిఐజి షిమోషి, తిరుపతి, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు ప్రవీణ్‌కుమార్, షన్మోహన్, తిరుపతి ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు, ఎంఎల్‌ఎలు బొజ్జల సుధీర్‌రెడ్డి, పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు జెసి శ్రీనివాసులు, టిటిడి జెఇఒ గౌతమి, తిరుపతి మున్సిపల్ కమిషనర్ అదితిసింగ్, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో తిరుమల శ్రీవారి దర్శనార్థం బయల్దేరి వెళ్లారు.

పర్యటనకు భారీ బందోబస్తు

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతి, తిరుమల పర్యటన సందర్భంగా డిఐజి షిమోషి బాజ్ పాయ్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ నరసింహాకిషోర్ సంయుక్తంగా కాన్వాయ్ రిహార్సల్ నిర్వహించారు. 1550మంది సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వెంకట్రావు, కులశేఖర్, విమల కుమారి, అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఆర్మ్డు రిజర్వ్,ఎస్బ్ డీస్పీ వేంకటాద్రి, రేణిగుంట డిఎస్పి భవ్య కిషోర్ పాల్గొన్నారు.

'ప్రమాణ' వేళ... 'ఆనంద' హేళ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం


తిరుపతిలో..

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో అధికారికంగా జరిగింది. తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని తిరుపతి ప్రజలు పెద్దఎత్తున వీక్షించారు. నగర పాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్ ఆదేశాల మేరకు కచ్చపి ఆడిటోరియంలో ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లను అధికారులు ఘనంగా ఏర్పాటు చేశారు. తుమ్మలగుంట పంచాయతీలో కమిటీ అధ్యక్షులు బిరుదాల భాస్కర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, దొడ్ల కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, రేవతి, ఒ.కేశవులు శెట్టి పాల్గొన్నారు. తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. దంపూరు భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ, చిన్నబాబు పాల్గొన్నారు. తిరుపతిలో పలుచోట్ల పవన్‌కల్యాణ్ ప్రమాణ స్వకార మహోత్సవ సంబరాలు జరుపుకున్నారు. వెంకటేశ్వర థియేటర్, అంకాళమ్మ దేవస్థానం కూడలిలో జనసేన నేతలు హేమకుమార్, హరికుమార్, లక్ష్మీపతి, సుమన్‌బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మంగళం పరిధిలోని సప్తగిరి కాలనీ పంచాయతీలో బిసి నాయకులు సుబ్బుయాదవ్, జడరెడ్డి భాస్కర్‌రెడ్డి, అల్లాబాషా ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.

గూడూరులో పాత బస్టాండ్ సెంటర్ వద్ద భారీ ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. పవన్ కల్యాణ్ అభిమానుల కేరింతలతో సందడి వాతావరణం నెలకొంది. టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. నానాజీ, పులిమి శ్రీనివాసులు, చెంచురామయ్య, లీలావతి, శ్రావణి పాల్గొన్నారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని జిఎస్ రాయులు సెంటర్, మాలవ్యనగర్‌లోనూ సంబరాలు జరుపుకున్నారు. సత్యవేడులో ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ చంద్రశేఖర్, తహశీల్దార్ రామాంజనేయులు ఆధ్వర్యంలో స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. ఏర్పేడు ఎంపిడిఒ

కార్యాలయంలో, అంజిమేడు, రావిళ్లవారికండ్రిగ, కొత్త వీరాపురం, మోదుగులపాలెం, చింతలపాలెం, మునగలపాలెం పంచాయతీల్లో ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని వీక్షించారు. పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ వద్ద బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. నగరిలో మరమగ్గ కార్మికులకు, మామిడి రైతులకు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసి గాలి భానుప్రకాష్ మంచి పాలన అందిస్తారని తెలిపారు. డిఎస్ గణేష్, బిఎస్ హరి, కేశవాచ్చారి, నబీ మస్తాన్ పాల్గొన్నారు. పుత్తూరు రూరల్ తడుకు పంచాయతీ మజ్జిగగుంట ఎస్టీ కాలనీలో రూరల్ మండలం క్లస్టర్ ఇన్‌ఛార్జి గంజి మాధవయ్య చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. వెంకటగిరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తంబిరెడ్డి తనూజారెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పప్పు చంద్రమోహన్‌రెడ్డి పది కేజీల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

రామచంద్రాపురం మండలం అనుప్పల్లిలో మాజీ ఎంపిపి డి.బిందుమాధవి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి టిడిపి జిందాబాద్, పవన్‌కల్యాణ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బొద్దు మునిరాజ, ఆకా దేవరాజులు, బొద్దు మధుసూదన్‌రాయల్, బండి లీలాకృష్ణ పాల్గొన్నారు.

అధికారికంగా ప్రత్యక్ష ప్రసారాలు

ఎంపిడిఒ వివి సూర్యసాయి, తహశీల్దార్ మారుతి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని వీక్షించారు. చంద్రగిరి ఎంపిడిఒ కార్యాలయంలో పాలనాధికారి కెవి రవిచంద్ర ఆధ్వర్యంలో, బాబు స్వగ్రామం నారావారిపల్లిలో సర్పంచి బొబ్బలక్ష్మి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. శ్రీకాళహస్తి టిడిపి బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం.ఉమేష్‌రావు ఆధ్వర్యంలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం వద్ద భక్తులకు శ్రీకాళహస్తి పాలకోవాను పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. టిడిపి సాంస్కతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి పాల్గొన్నారు.

గూడూరులో..

మంత్రివర్గ విస్తరణలో మొండిచేయి

టిడిపి జిల్లా క్యాడర్‌లో అసంతృప్తి / సీనియర్లలో అంతర్గతంగా మనస్తాపం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

గత ముప్పై ఏళ్లలో రాయలసీమలో ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 నియోజకవర్గాలకు గాను కేవలం బొటాబొటీన రెండు వైసిపి గెలుచుకుంది. ఒకటి జనసేన, మిగిలిన 11 టిడిపి భారీ మెజార్టీతో విజయ దుందుభి మోగించింది. కుప్పం ఎంఎల్ఎ నారా చంద్రబాబునాయుడుకు ముఖ్యమంత్రి పదవితో పాటు, కనీసం రెండైనా మంత్రిపదవులు వస్తాయని టిడిపి శ్రేణులు ఆశించారు. అయితే బుధవారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో ఒక్క ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తప్ప, మిగిలిన ఎవరికీ ప్రాధాన్యత లేకపోవడంతో జిల్లా ప్రజలు అవాక్కయ్యారు. యువగళం పాదయాత్రలో రాయలసీమ మొత్తం ఇన్‌ఛార్జిగా ఉన్న పలమనేరు ఎంఎల్ఎ ఎన్.అమరనాథరెడ్డికి ఖచ్చితంగా మంత్రి పదవి వస్తుందని క్యాడర్‌లో చర్చ నడిచింది. ఆయనతో పాటు, ఎస్సీ సామాజికవర్గం లేదా, నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డికి మంత్రి పదవుల్లో చోటు లభిస్తుందనుకున్నారు. అయితే ఊహలకు భిన్నంగా మనస్తాపం మిగిలింది. జిల్లాలో టిడిపి ఎంఎల్ఎలతో పాటు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఒకింత నిరుత్సాహానికి గురయ్యారు. మంగళవారం అర్ధరాత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రివర్గ జాబితాను రాజ్‌భవన్‌కు పంపిస్తూ, మీడియాకు విడుదల చేశారు. జిల్లాలోని ఎంఎల్ఎల పేర్లు మంత్రివర్గంలో చోటు లేదని నిరుత్సాహానికి గురయ్యారు. సిఎం ప్రమాణ స్వీకారానికి అందరూ హాజరైనప్పటికీ నిరుత్సాహంగా ఉండటం గమనార్హం. ముఖ్యంగా పలమనేరు ఎంఎల్ఎ అమరనాథరెడ్డి, పీలేరు ఎంఎల్ఎ నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిలు ఆశించి భంగపడ్డారు. ముఖ్యమంత్రితో పాటు 26 స్థానాల్లో మంత్రివర్గ కూర్పు ఉంది. బుధవారం ప్రమాణ స్వీకారంలో 25 మంది మాత్రమే ప్రమాణ స్వీకారం చేశారు. ఒక్కటి మాత్రం నారా చంద్రబాబునాయుడు పెండింగ్‌లో ఉంచడంతో అది చిత్తూరు జిల్లాకే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సంయమనం పాటించాలి

గంగవరం : మంత్రి పదవి ప్రకటనపై టిడిపి కార్యకర్తలు సంయమనం పాటించాలని సీనియర్ నాయకులు వెంకట రమణారెడ్డి అన్నారు. పలమనేరు నియోజకవర్గం ఎంఎల్ఎ అమరనాథరెడ్డికి మంత్రి పదవి దక్కకపోవడంపై కార్యకర్తలు కినుక వహించడంతో పై విధంగా స్పందించారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అమరనాథరెడ్డి దాదాపు 20వేల పైచిలుకు మెజార్టీతో అఖండ విజయం సాధించారన్నారు. తెలుగుదేశం క్రమశిక్షణకు మారుపేరని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంఎల్ఎ అమరనాథరెడ్డికి తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తారన్న నమ్మకం తనకు ఉందని, కావున అర్థం చేసుకుని మెలగాలని హితవు పలికారు.

'నమ్మకానికి' కేరాఫ్ 'వాసు కార్డియాక్ కేర్'

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

పేద రోగులకు పెన్నిధిగా ఆత్మస్థైర్యంతో, అతి తక్కువ ఫీజులతో అత్యాధునిక వైద్యాన్ని ప్రజలకు అందిస్తూ వారి నమ్మకాన్ని వాసు కార్డియాక్ కేర్ సొంతం చేసుకుందని ఆ హాస్పిటల్ అధినేత, ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ వాసు దేవ శెట్టి పేర్కొన్నారు. 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ లీలామహల్ సర్కిల్ వద్దనున్న వాసు కార్డియాక్ కేర్ ఆసుపత్రి డాక్టరుగా 22 సంవత్సరాలు సుదీర్ఘ అనుభవంతో, 13 సంవత్సరాల గుండె శస్త్రచికిత్సలలో అనుభవం గడించి, మెరుగైన వైద్యం ప్రజలకు అందుస్తున్నానని తెలిపారు. ఇప్పటి వరకు తాను నిర్వహించిన ఎంజియోగ్రామ్‌లలో ఎవ్వరికీ ఎలాంటి ప్రాణపాయం లేదన్నారు. ఏంజియోప్లాస్టీ విధానాల్లో (స్టెంట్‌లు వేయడడంలో) అతి తక్కువ మరణాలు ఉంటాయని అన్ని సమయాల్లో హామీ ఇవ్వగలనని ధీమా వ్యక్తం చేశారు. లెఫ్ట్ మెయిన్ అండ్ కాంప్లెక్స్ కొరోనరి ఇంటర్వెన్షన్‌పై దక్షిణ కొరియా, సియోల్‌లో ప్రత్యేకమైన శిక్షణ గడించినట్లు వెల్లడించారు. గుండెలోని రంధ్రాలు (ఎఎస్‌డి, విఎస్‌డి, పిడిఎ) మూసివేత చికిత్సలు, పేస్‌మేకర్ థెరపీలలో సుదీర్ఘ అనుభవం ఉందన్నారు. స్విమ్స్ డిఎం కార్డియాలజీ ప్రవేశపరీక్షలో స్టేట్ ప్రథమ ర్యాంకు సాధించి, జనరల్ మెడిసిన్‌లో గోల్డ్ మెడల్ పొందానని తెలిపారు. నిష్ణాతమైన ఏకగ్రతతో తను గడించిన అనుభవాన్ని రంగరించి, తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో అత్యుత్తమ వైద్య ప్రమాణాలతో వాసు కార్డియాక్ కేర్‌ను స్థాపించామన్నారు. అతి తక్కువ కాలంలో రోగుల మన్ననలను అందుకుని, మహానగరాలలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సేవలను ఆధ్యాత్మిక నగరానికి తీసుకొచ్చి ప్రజల ఆదరాభిమానాలను చురగొన్నామన్నారు. గుండెపోటును ముందస్తు జాగ్రత్తలతో నివారించవచ్చున్నారు. గుండెజబ్బులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సలహాలు సూచనలు ఆయన క్లుప్తంగా వివరించారు. గుండె మన శరీరంలోనే కణాలు అన్నింటికీ రక్తాన్ని పంపింగ్ చేస్తుందన్నారు. అన్నింటికి రక్తం ద్వారా ఆక్సిజన్ ఇతర పోషకాలు సరఫరా అవుతున్నాయన్నారు. నిరంతరం పనిచేసే గుండెకు వ్యాధులు రావచ్చు అని పేర్కొన్నారు. గుండె అవటాలు, గుండెలోనే కరెంటు వ్యవస్థ పెరికారియం (గుండెపై ఉండే పొర) కరోనరి రక్తనాళాలు (గుండెకు రక్తాన్ని అందించే రక్తనాళాలు) ఇలా గుండె కండరాలకు రక్తం సరఫరా ఆగిపోవడాన్ని గుండె పోటు (హార్ట్ ఎటాక్) అంటారని వివరించారు. గుండెకు సంబంధించి సంపూర్ణ పరీక్షలు చేయించిన తర్వాత డాక్టర్ సలహా మేరకు నడుచుకుంటే ఏ సమస్యా ఉండదన్నారు...


డా॥ వాసుదేవ శెట్టి

గుండెపోటు లక్షణాలు....

ఛాతి మధ్యలో అసౌకర్యంగా ఒత్తిడి, బరువు ఉన్నట్లు, మెలి పెట్టినట్లు నొప్పి కొన్ని నిమిషాల పాటే ఉంటుంది. ఛాతినొప్పి, వీపు నొప్పి, కడుపు పై భాగంలో నొప్పి, లోపలివైపు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మెదడు నొప్పి, తల తిరగడంతో పాటు చెమటలు పట్టడం లాంటి లక్షణాలు ఉంటే గుండెపోటుకు దారితీస్తుంది. ఈ లక్షణాలు ఉన్న వ్యక్తి వెంటనే దగ్గరలో ఉన్న హృద్రోగ నిపుణులను సంప్రదించి చికిత్స పొందాలి. తప్పకుండా మందులు వాడడం, రక్తంలో కొలెస్ట్రాల్ శాతం తగ్గించుకోవడం, వ్యాయామం చేయడం, మొదలైనవి పాటించాలి. గుండెపోటు విషయంలో ఆలస్యం చేయరాదు. గుండెపోటు లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలో గుండెజబ్బులు డాక్టర్ను సంప్రదించి, తగిన వైద్యం చేయించాలన్నారు. గుండెకు సంబంధించి అన్ని రకాల వైద్యం తమ ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలతో చేస్తున్నామని తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలతో, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో తమ ఆసుపత్రిలో గుండె జబ్బులకు వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరములకు 0877 2272666 సంప్రదించాలని కోరారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం : డాక్టర్ సుధారాణి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిలక్‌రోడ్డులోని శ్రీ సాయిసుధా కంటి ఆస్పత్రిలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ ఉచిత రెటీనా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుధారాణి తెలిపారు. సుగర్, బిపి వ్యాధిగ్రస్తులకు రెటీనా పరీక్షలు నిర్వహించి, ఉచిత సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలి రాజీనామా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు మూకుమ్మడిగా బుధవారం రాజీనామా చేశారు. పాలకమండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులతో పాటు తక్కిన బోర్డు సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు సైతం తమ రాజీనామాలను ఈవో నాగేశ్వరావుకు అందజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తూ తామీ నిర్ణయం తీసుకున్నట్లు ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు తెలిపారు. రెండేళ్ల పాటు ముక్కంటి సేవ చేసుకునే భాగ్యం కల్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి, సహకరించిన ప్రజలకు, ఆలయ అధికారులకు ఆయన కతజ్ఞతలు తెలియజేశారు.

చిన్నపాండూరు పిహెచ్‌సిలో... మహిళా ఉద్యోగికి అన్యాయం

మెడికల్ ఆఫీసర్ అలసత్వం / నెలలు గడుస్తున్నా అందని వేతనం

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

మెడికల్ ఆఫీసర్ నిర్లక్ష్య ధోరణితో నెలల తరబడి జీతాలు అందక, కుటుంబ పోషణ భారమై దీనావస్థను ఎదుర్కొంటున్న మహిళా ఉద్యోగిని పరిస్థితి వర్ణనాతీతం. ఉన్నతాధికారులు స్పందించకపోవడంతో, గత్యంతరం లేక ఆమె మీడియాను ఆశ్రయించారు. బాధితురాలి వివరాల మేరకు...

చిన్నపాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎఫ్ఎన్‌ఒగా విధులు నిర్వహిస్తున్న సునీతకు 20 నెలలుగా జీతాలు అందలేదు. ఈ విషయమై యుడిసి సోమశేఖర్‌కు అనేకమార్లు విజ్ఞప్తి చేయగా 20వేలు లంచం ఇవ్వాలని, తాను చెప్పినట్లు వింటే వేతనం ఇచ్చేలా చూస్తానని బెదిరింపులకు దిగాడు. విసుగు చెందిన ఉద్యోగిని సామాజిక మాధ్యమాల ద్వారా తన బాధను వ్యక్తపరచింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ ఆమెకు అండగా నిలిచారు. యుడిసిగా పనిచేస్తున్న సోమశేఖర్ ఉద్యోగుల జీతాల విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఉద్యోగుల లాగిన్లు మార్చివేయడం, సమయానికి రావాల్సిన జీతాలను తప్పుడు అప్డేట్‌తో తారుమారు చేస్తున్నారన్న విమర్శలున్నాయి. ఆస్పత్రి నిర్వహణలో ప్రస్తుత మెడికల్ ఆఫీసర్ అలసత్వం కారణంగా యుడిసి ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోయిందని, కిందిస్థాయి ఉద్యోగులపై కక్ష సాధింపుకు దిగుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ విషయాన్ని డిఎంహెచ్ఒ శ్రీహరికి ఫిర్యాదు చేసినా స్పందించలేదని, ఉన్నతాధికారుల అండదండలు చూసుకుని యుడిసి సోమశేఖర్ ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయని, రాత్రి సమయాల్లో ఒంటరి మహిళలకు డ్యూటీలు వేసి మానసికంగా హింసిస్తున్నారని వాపోతున్నారు. గత 20 నెలలుగా జీతం రాలేదని, ఉన్నతాధికారులకు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని, రోజు గడవడమే కష్టంగా ఉందని, కుటుంబ పోషణ భారమయ్యిందని మహిళా ఉద్యోగిని కన్నీటి పర్యంతమయ్యారు.

బాధితురాలు సునీత

యుడిసిని సస్పెండ్ చేయాలి : సిఐటియు

చిన్నపాండూరు పిహెచ్‌సిలో ఎఫ్ఎన్‌ఒగా విధులు నిర్వహిస్తున్న సునీతకు దాదాపు 20 నెలలుగా జీతం అందించకుండా, మానసిక క్షోభకు గురిచేస్తున్న యుడిసి సోమశేఖర్‌ను సస్పెండ్ చేయాలని సిఐటియు నాయకులు రమేష్ డిమాండ్ చేశారు. సునీతకు అందించాల్సిన పూర్తి బకాయిలను చెల్లించాలని కోరారు. డిఎంహెచ్ఒ, మెడికల్ ఆఫీసర్ అండ చూసుకునే సోమశేఖర్ ఈ విధంగా ఇబ్బందులు పెడుతున్నారని, సునీకు న్యాయం చేయకపోతే జిల్లా కేంద్రంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు.

వైసిపి ఓటమితో అనారోగ్యం పాలైన అభిమాని
- ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పిన చెవిరెడ్డి

వైసిపి అభిమానిని పరామర్శిస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి - రామచంద్రాపురం: రాష్ట్రంలో వైసిపి ఘోరంగా ఓటమిపాలు కావడంతో తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట హరిజన వాడకు చెందిన వైసిపి వీరాభిమాని మురగయ్య ఆందోళనకు గురై కిందపడి తలకు గాయం కావడంతో వైద్యం నిమిత్తం హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి తల భాగంలో రక్తం గడ్డ కట్టడంతో విశ్రాంతి తీసుకోవాలని చెప్పడంతో ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి బుధవారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. మళ్లీ జగనన్న ప్రభుత్వం వస్తుందని, మనందరికీ మంచి జరుగుతుందని మనోధైర్యం కల్పిస్తూ ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డి స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపి సర్పంచ్ భర్తపై టిడిపి కార్యకర్తల దాడి
లక్ష్మీనారాయణను పరామర్శించిన చెవిరెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని రఘురపురం గ్రామ పంచాయతీ సర్పంచి లీలావతి భర్త, వైసిపి సీనియర్ నాయకుడు లక్ష్మీ నారాయ ణ పై తిరుపతి కరకం బాడి మార్గంలోని డీ మార్ట్ వద్ద ఆదే పంచాయతీకి చెందిన టిడిపి కార్యకర్తలు బుధవారం కర్రలతో విచక్ష ణ రహితంగా దాడి చేయ డంతో ఆయన గాయాలపాలయ్యారు. దెబ్బలకు తాళలేక లక్ష్మీనారాయణ స్పృహతప్పి పడిపోవడంతో విడిచి పెట్టారని, సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు లక్ష్మీనారాయణను చికిత్స నిమిత్తం తిరుపతి రుయాస్పత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు చేసుకుంటున్న లక్ష్మీనారాయణను చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆస్పత్రిలో లక్ష్మీనారాయణ నుంచి పోలీసులు ఫిర్యాదును తీసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. లక్ష్మీనారాయణపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను చెవిరెడ్డి కోరారు.

దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ

ప్రధానిని కలిసిన వినుత

ప్రధానిని కలిసిన జనసేన ఇన్‌ఛార్జి కోట వినుత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రధాని నరేంద్ర మోడీని శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జి కోట వినుత విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోడీ బుధవారం విజయవాడకు రాగా వినుత, చంద్రబాబు దంపతులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సత్యకుమార్ ప్రమాణ స్వీకారం
జిఎంఆర్ పూర్వ విద్యార్థుల సంబరాలు

ప్రజాశక్తి -దొరవారిసత్రం: నాడు విద్యార్థి.. నేడు ఆంధ్ర రాష్ట్ర మంత్రి.. ఆయనే జిఎంఆర్ ముద్దు బిడ్డ వై సత్య కుమార్..బిజెపిలో కార్యకర్త నుండి ఆ పార్టీ జాతీయ కార్యదర్శి వరకు ఎదిగిన నాయకుడు. నేడు ధర్మవరం లో బిజెపి నుండి పోటీ చేసి గెలుపొందిన ఎమ్మెల్యే వై సత్యకుమార్ బుధవారం రాష్ట్ర మంత్రి వర్గంలో సముచిత స్థానం సంపాదించి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గంలో దొరవారిసత్రం, సూళ్లూరుపేటలో జిఎంఆర్ మదనపల్లిలో ఆయనతో పాటు సహచర విద్యాభ్యాసం కొనసాగించిన పూర్వ విద్యార్థులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఆయన మంత్రిగా, ప్రజా సేవకుడుగా, ప్రత్యేక గుర్తింపుతో మరెన్నో ఉన్నత పదవులలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ మదనపల్లి పూర్వ విద్యార్థులు ఎ చంద్రయ్య, డి బ్రహ్మయ్య, టి నారాయణ, ఈ గోపాల్, డి రమేష్ పాల్గొన్నారు.

రామ్మోహన్‌కు చెంచయ్య శుభాకాంక్షలు

కేంద్ర మంత్రి రామోహ్మహన్ నాయుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న చెంచయ్యనాయుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న రాజమండ్రి ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడుకు శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయవాడలో రామ్మోహన్ నాయుడును చెంచయ్య నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముక్కంటి తీర్థ ప్రసాదాలను, జ్ఞాపికలను అందించారు.

మాట్లాడుతున్నఅంజూరు తారక శ్రీనివాసులు

మా హయాంలో ఎన్నో సంస్కరణలు
అంజూరు తారక శ్రీనివాసులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ధర్మకర్తలి మండలిలో చోటు దక్కించుకున్న తర్వాత ఆలయ ప్రతిష్టను పెంచేలా ఎన్నో సంస్కరణల తీసుకొచ్చామని అంజూరు శ్రీనివాసులు తెలిపారు. పాలక మండలి సభ్యులు బుధవారం మూకుమ్మడిగా రాజీనామా చేసిన అనంతరం అంజూరు శ్రీనివాసులు మాట్లాడుతూ పాలకమండలి బాధ్యతలు చేపట్టిన రెండేళ్లలో ఆలయానికి అనుబంధంగా ఉన్న 16 అనుబంధ ఆలయాలకు కుంభాభిషేకాలు నిర్వహించామన్నారు. 8 ఉప ఆలయాలకు పునః నిర్మాణ పనులు పూర్తికావచ్చాయని చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణానికి శోభ తెచ్చే విధంగా భక్త కన్నప్ప సర్కిల్ ,నంది సర్కిల్ ,శివ సర్కిల్ ,నాలుగు మాడా వీధుల్లో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా విద్యుత్ స్తంభాలను, వెయ్యి చెట్లతో బిల్వ వనం ఏర్పాటు చేశామన్నారు. స్వామీ అమ్మవార్ల గిరి ప్రదక్షణ మార్గాన 9 విడిది మండపాలను, హర హర తీర్థం లో నూతనంగా ఆలయాలను నిర్మించుట, ఏడు గంగమ్మల జాతరను రాష్ట్ర పండుగ గా ప్రకటిచడంలో విజయవంతమయ్యామని తెలిపారు. ఏడుగంగమ్మల గుడికే ఉన్న సారెను పొన్నాలమ్మ ,నల్ల గంగమ్మ, గంగమ్మకు, కనుపూరు ముత్యాలమ్మ, తాతయ్య గుంట గంగమ్మ, రేణిగుంట కట్ట పుట్టాలమ్మ, వెంకటగిరి పోలేరమ్మకు ఆలయం తరపున సారె ఇచ్చే అనవాయితీని ప్రవేశపెట్టామన్నారు. భక్తుల కోసం 120 గదుల కైలాస సదన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగినదనీ, స్వామి అమ్మవార్ల అంబారీలకు సుమారు ఒక కోటి నలభై లక్షల రూపాయలతో వెండి అంబారీలు తయారు చేయించామన్నారు.

దుస్థితిలో వంతెనలు
స్పందించని అధికారులు

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: గత ఏడాది కురిసిన తుపాను వర్షానికి నారాయణవనం మండలంలో వరదల ఉధృతి కారణంగా వాగులు, వంకలు ఉప్పొంగాయి. దీంతో వంతెనలు కొట్టుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెరువులకు స్వల్ప గండ్లు పడ్డాయి. ఆరు నెలలు పైనే అవుతున్నా ఇప్పటికీ తెగిన వంతెనలకు పూర్తి స్థాయిలో ఎలాంటి మరమ్మతులు చేయలేదు. గండ్లు పడ్డ చెరువులకూ పూర్తి స్థాయిలో మరమ్మతులకు ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. భవిష్యత్తులో మళ్లీ వరదల సమయంలో ఇలాంటి దుస్థితి ఎదురయ్యే ప్రమాదం వుందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

వరదలకు నారాయణవనం మండలంలో పలు కాజ్‌వేలు, వంతెనలు దెబ్బతిన్నాయి. కొన్ని పాక్షికంగా దెబ్బతినగా, మరికొన్ని చిన్నాభిన్నమై రాకపోకలను స్తంభింప చేశాయి. వర్షాలు తగ్గిన తర్వాత తాత్కాలికంగా మట్టి వేసి ప్రజా ప్రతినిధులు చేతులు దులుపుకున్నారు. శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికాలు స్పందించాలని కోరుతున్నారు.

నారాయణవనం మండలంలో తుంబూరు వద్ద అరుణ నదిపై ఇరవై ఐదేళ్ల క్రితం నిర్మించిన పాత వంతన గత ఏడాది వర్షాలకు కొట్టుకుపోయింది. పైపులు అమర్చి మట్టి పోసి తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. భారీ వర్షాలు వస్తే ఈ వంతెన సైతం కొట్టుకుపోవడం ఖాయమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మట్టి పోసిన కారణంగా వంతెనపై గుంతలు ఏర్పడుతున్నాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. తుంబూరుకు అటు వైపు వున్న పలు గ్రామాల రైతులు చెరుకు లోడ్‌లను తీసుకెళుతున్న సమయంలో వంతెనపై వున్న గుంతల్లో ట్రాక్టరు చక్రాలు దిగి బోల్తా పడిన సందర్భాలు వున్నాయి. ఈ కారణంగా చెరుకు లోడ్‌లను ఇటు తీసుకెళితే ఏ ముప్పు ముంచుకొస్తుందోనని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు వంతెనపై చెరువు మట్టి తోలడంతో తేలికపాటివర్షం పడితే బురదమయంగా పాదచారులు, ద్విచక్రవాహన దారులు జారి పడే ప్రమాదం వుందని వాపోతున్నారు. ఇదే గ్రామంలో వున్న చెరువుకు గత ఏడాది వర్షాల కారణంగా చెరువు పూర్తి స్థాయిలో నిండి తూములు పనిచేయకపోవడంతో ఎగువ భాగం వెళుతూరు కండ్రిగ వద్ద చెరువుకు గండి పడి నీరు ఏటి పాలైంది. ఆ సమయంలో ఇసుక బస్తాలతో ఈ చెరువు గట్టుకు అడ్డుకట్టవేసి తాత్కాలికంగా నీటిని సంరక్షించారు. ఈ సారి పెద్ద వర్షాలు పడితే ఈ చెరువుకు పెద్ద గండి పడి నీరు కొట్టుకుపోయి రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం వుంది. అధికారులు వెంటనే స్పందించి చెరువుకు గండి పడిన ప్రదేశంలో శాశ్వత మరమ్మతులు చేపట్టాల్సి వుంది.

మండలంలోని పాలమంగళం ఉత్తరం మార్గంలోనూ వంతెన అసంపూర్తిగా దర్శనమిస్తోంది. తిరువట్యం వద్ద పాత వంతెన శిథిలమయింది. వర్షాలు వస్తే ఈ గ్రామాల ప్రజలు ఇళ్లలోకి పరిమితం కావాల్సి ఉంది. సంబంధిత శాఖల అధికారులు వంతెనలకు, చెరువు గట్టుకు శాశ్వత మరమ్మతులు చేయాల్సిన అవసరం వుంది.

ఇప్పుడు అధికారం చేపట్టిన కొత్త ప్రభుత్వం అయినా స్పందించి వంతెనల మరమ్మతులకు నిధులు కేటాయించి వెంటనే మరమ్మతులు చేపడితే ఈ రానున్న వర్షాల కాలంలోనూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి రాదని స్థానికులు పేర్కొంటున్నారు. నూతన పాలకులు స్పందిస్తారో లేదో మరి కొద్ది రోజులు వేచిచూడాల్సిన అవసరం వుంది.

వైసిపిపై వ్యతిరేకతతో ప్రజలు ఓట్లు వేశారు: దేవనారాయణ రెడ్డి

మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి మబ్బు దేవనారాయణరెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వైసిపిపై వ్యతిరేకతతో ఓట్లు వేశారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి అన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి హయాంలో చోటుచేసుకున్న అక్రమాలపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. చిన్న చిన్న పొరబాట్లతో 11 సీట్లను కూటమి పార్టీలు కోల్పోయాయని, అయినా ప్రజలు తమ ఓటు తీర్పుతో చంద్రబాబుకు అధికారం కట్టబెట్టారన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు చంద్రబాబు పాలన కొనసాగుతుందని, తప్పులు, అక్రమాలు చేసిన వారిని వదిలిపెట్టబోమన్నారు. తిరుమలలో ఈఓ ధర్మారెడ్డి శ్రీవారి నిధులను దుర్వినియోగం చేశారని, తిరుపతి నగర పాలక సంస్థలో అనేక అక్రమాలు, స్కాంలు జరిగాయని వాటిపై కూడా విచారణ కమిటీలు ఏర్పాటు చేసి, నిజాలను నిగ్గుతెలుస్తామన్నారు. ఈ సమావేశంలో విజయభాస్కర్ రెడ్డి, సిద్ధారెడ్డి, మూర్తియాదవ్, ఉమాశంకర్, బట్టురవి, శంకర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి- ఏర్పేడు: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత అని ప్రగతి సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బెంగుళూరుకు చెందిన క్రై సంస్థ పిలుపు మేరకు ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలంలోని బండారుపల్లి, పాయల్ సెంటర్‌లలో పిల్లలు చట్టాలు, వారి హక్కులపై నినాదాలు చేస్తూ పిల్లలు, పెద్దలు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ సిబ్బంది సురేష్, వెంకటేష్, అంగన్‌వాడీ టీచర్ వెంకట రత్నమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ జయ కుమార్, ఎస్‌సివి, సిబిఓ లీడర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

తిరుపతి డెస్క్: కెవిబిపురం మండలం తిమ్మసముద్రం గిరిజన కాలనీలో ప్రజా ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరూ పాఠశాలకు రావాలని విద్య నేర్చుకోవాలని ఏ ఒక్కరు బడిమానకుండా విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న పాఠశాలల్లో సౌకర్యాలను ఉపయోగించుకుని చదువుకోవాలని కోరారు. బాల కార్మికులు కాకుండా తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ పాఠశాలకు పిల్లలను పంపించాలని తెలిపారు. ప్రజా ప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ మాట్లాడుతూ మండలంలోని గిరిజన కాలనీలో అవగాహన నిర్వహించి ప్రతి ఒక్కరూ పాఠశాలకు వచ్చేందుకు తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై నినాదాలతో కూడిన ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ బ్యానర్‌తో గిరిజన కాలనీలో తల్లిదండ్రులు ప్రజాప్రగతి ట్రస్ట్ సిబ్బంది గంగయ్య ఈశ్వరయ్య, తిమ్మసముద్రం సచివాలయం కార్యదర్శి ఇంటింటా ప్రదర్శన నిర్వహించి ర్యాలీ నిర్వహించారు.

కెవిబిపురంలో

రేణిగుంట : రేణిగుంట మండలం వెదుళ్ల చెరువులో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా క్రై సంస్థ బెంగుళూరు వారి పిలుపు మేరకు ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో వెదుళ్ళ చెరువు , మల్లెమడుగు గ్రామాలలో బాలల చట్టాలు వారి హక్కులపై బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం పిల్లల వద్ద డ్రాయింగ్ వేయించి పిల్లలకు, పెద్దలకు బాలల కార్మికులపై అవగాహన కల్పించారు. బాల కార్మిక రహిత సమాజం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

వెంకటగిరిని వీడేది లేదు..

- వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటా - వెంకటగిరి అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తా
- తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి -వెంకటగిరి: ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తానని, అధికార పార్టీ వెంకటగిరి అభివృద్ధికి కృషి చేయాలని, అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు, వెంకటగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక నేదురుమల్లి నివాసంలోని ఎన్‌జేఆర్ భవన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకటగిరి ఎమ్మెల్యేగా విజయం సాధించిన కురుగొండ్ల రామకృష్ణకు గతంలో పత్రికా ముఖంగా అభినందనలు తెలిపానని, మీడియా ద్వారా నేడు శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. వైసిపి తరపున తాను అభివృద్ధి ప్రణాళికను ప్రకటించాలని, టిడిపి కూడా మరో అభివృద్ధి ప్రణాళికను విడుదల చేసిందన్నారు. ప్రస్తుతం అవకాశం టిడిపికి వచ్చిందని, టిడిపి ప్రకటించిన అభివృద్ధి ప్రణాళికను అమలు చేయాలని కోరారు. వైసిపి అభ్యర్థిగా తన కోసం శ్రమించిన కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వెసిపి కార్యకర్తలకు అండగా ఉండేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారన్నారు.

నేదురుమల్లి ని కలిసిన నేతలు

మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాం కుమార్‌రెడ్డి

తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి బుధవారం వెంకటగిరి రావడంతో నియోజకవర్గంలోని రాపూరు, డక్కిలి బాలాయపల్లి, సైదాపురం వెంకటగిరి కలువాయి మండలాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.

నగరి రూపు రేఖలు మార్చే నాయకుడు భాను ప్రకాష్ : టిడిపి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి రూపు రేఖను మార్చే నాయకుడు గాలి భాను ప్రకాష్ ప్రజారంజక పరిపాలన అందిస్తాడని, మరమగ్గ కార్మికులకి, రైతులకు, మామిడి రైతుల కోసం ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసి అమలు చేస్తారని జిల్లా బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి పదవి ప్రమాణం చేసిన సందర్భంగా అంబేద్కర్ సర్కిల్‌లో టిడిపి నాయకులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా షణ్ముగం రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం 20 సంవత్సరాలు వెనకబడి పోయిందని చంద్రబాబు ప్రమాణ స్వీకారంతో నేటితో ప్రజలు కష్టాలు తీరిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నగరి రూపురేఖలు మార్చేందుకు భానుప్రకాష్ ప్రయత్నిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు డిఎస్ గణేష్, పుత్తూరు పట్టణ తెలుగు యూత్ అధ్యక్షులు బిఎస్ హరి పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-నాయుడుపేట: ఎన్‌డిఎ కూటమి అత్యధిక మెజారిటీ సాధించి, నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బుధవారం చిట్టమూరు మండలం చిల్లమూరు గ్రామా నికి చెందిన టిడిపి యువ నాయకులు అరిగెల నాగార్జున తన కుటుంబ సభ్యులతో నాయుడుపేట పట్టణంలోని చేయూత చిన్న పిల్లల అనాథ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని విద్యార్థులకు (స్కూల్ కిట్స్) పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీ బాక్స్, స్కూలు బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి దిలీప్ కుమార్, అరిగెల భవాని, సంయుక్త, శ్రీవల్లి, ఆశ్రమం నిర్వాహకులు తొప్పాని కృష్ణయ్య, సిహెచ్ జాన్ విలసన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూలు కిట్స్ పంపిణీ

విద్యార్థులకు స్కూలు కిట్స్ పంపిణీ చేస్తున్న దాతలు

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE: PUTTUR
O.S.No.95/2022

Between:
Smt. M.Yasoda ...**Plaintiff**
And:
K. Sakethram ...**Defendant**

SUMMONS TO THE DEFENDANT

To
K. Sakethram, S/o Kayam Subramanyam, Residing at, Gajulamandyam Village and Post, Renigunta Mandal, Tirupati District.

Please take summons that the plaintiff have filed above suit against you before the Hon'ble Prl junior Civil Judge court puttur and the same posted to 26.06.2024 for your appearance. Hence your directed to appear before the afore said court on 26-06-2024 at about 10.30am and file your objections if any through advocate (or) in person otherwise the matter will be decided exparte.

// By Order //
Sri B. Ramachandra Reddy,
Advocate for the Plaintiff.
Puttur.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE :: PUTTUR
E.P.No.60/2023
O.S.No:236/2022

BETWEEN:-
P. Jayalakshmi
Represented by her authorised person
P. Lavanya ...**Decree holder**
AND:-
P.Krishnaiah & others ...**Judgment debtor**

NOTICE TO JUDGMENT DEBTORS NO.4, 17, 20, 22, 30 and 32 ODER 21 RULE 35 OF CP.C

J.dr No.4: Gopi, S/o Pedhabba,
J.dr No. 17:- A.Lakshmi, W/o Not Known,
J.dr No.20:- Subramanyam, S/o Krishnaiah,
J.dr No.22:- G.Venkatesulu, S/o Gangaiah,
J.dr No.30:- K.Babu, S/o Not Known,
J.dr No.32:- K.Chengaiah, S/o Guruvaiah,
All are residing at Kundi Makula Gunta Village, Nandhimangalam Post, Puttur Mandal, Chittoor District, A.P.

Whereas the under mentioned property in the occupancy of you, has been decree to in favour of plaintiffs suit; You are hereby directed to put the said property in possession of the same, and you are hereby authorised to any person bound by the decree who may refuse to vacate the same.

The above E.P. posted for your appearance before Hon'ble Junior Civil Judge court, Puttur on: 03.07.2024 in person or through your advocate at about 10:30 am, and file your objection if any otherwise the matter will be decided Ex-Parte.

Date of hearing: 03.07.2024.

B.Raveendra, B.Sc., B.L..
U.S.Rayudu, M.Sc., B.L.,
P.G.Venkatesh, B.Sc., B.L..
A.Deepak., M.B.A..LL.B.,
Advocates/Puttur.

క్రైం న్యూస్

పశువును ఢీకొన్న బైక్
ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రమాదంలో గాయపడిన చంద్రశేఖర్, చెంగయ్య

ప్రజాశక్తి -దొరవారిసత్రం: పశువును బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన దొరవారిసత్రం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ సమీపంలో చెన్నై జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. పోలీసు ల కథనం మేరకు.. తడ మండలంలోని మిట్ట కండ్రిగ గ్రామానికి చెందిన చంద్రశేఖర్(43), చెంగయ్య (65) బుధవారం మధ్యాహ్నం సూళ్లూరు పేట నుండి నాయుడుపేట వైపు బైక్‌లో వెళ్తూ రోడ్డు దాటుతున్న సమయంలో పశువును ఢీకొట్టారు. ఈ సంఘటనలో బైక్ ముందు భాగం పగిలిపోయి ఇద్దరూ తీవ్ర గాయాలపాలయ్యారు. చంద్రశేఖర్ తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావమైంది. వీరిని చికిత్స నిమిత్తం పోలీసులు 108 సాయంతో నాయుడు పేట సామాజిక వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి గురైన వారి బంధువులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తు న్నారు.

స్మగ్లర్లను అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్సు పోలీసులు

ఎర్రచందనం దుంగలు స్వాధీనం
ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అక్రమంగా తరలిపోతున్న వాహనం నుండి 107 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్సు అధికారులు తెలిపారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ పి శ్రీనివాస్ ఆదేశాలతో డిఎస్‌పి చెంచుబాబు అధ్వర్యంలో కడప సబ్ డివిజన్ ఆర్ఐ చిరంజీవులు ఆధీనంలోని ఆర్ఎస్ఐ నరేష్ బృందం కడప నుంచి కూంబింగ్ చేపట్టింది. సమీపంలోని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేస్తూ కడప నుంచి కొమరోలు చేరుకుని అక్కడ చింతలపల్ల అటవీ ప్రాంతంలో తనిఖీ చేస్తుండగా సోమవారం రాత్రి భైరవస్వామితిప్ప వద్ద ఒక ఆటో, ఒక మోటారు సైకిల్ అనుమానాస్పదంగా కనిపించాయన్నారు. వాటిని చుట్టు ముట్టే ప్రయత్నం చేయగా కొంతమంది అక్కడ నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారన్నారు. పారిపోతున్న వారిలో ఇద్దరిని టాస్క్ ఫోర్సు సిబ్బంది పట్టుకున్నారన్నారు. వారిని తెలంగాణ కేవీ రంగారెడ్డి జిల్లా హయత్ నగర్‌కు చెందిన రాజేంద్రన్ కుమార్ (41), ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం, గడికోటకు చెందిన వాసం వెంకట సుబ్బయ్య(43)లుగా గుర్తించామన్నారు. లోడ్ చేస్తున్న 107 ఎర్రచందనం దుంగలు, ఒక లగేజి ఆటో, మోటారు సైకిల్, 3 సెల్ ఫోన్లు, రూ.30,400 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చి బుధవారం కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసును ఎస్ఐ సీహెచ్ రఫీ దర్యాప్తు చేస్తున్నా రన్నారు. అడవిలోకి పారిపోయిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. దీనిపై ఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించి లోతైన విచారణ చేపడుతున్నామని, సంబంధించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బందికి రివార్డులకు సిఫారసు చేశామన్నారు.

కళ్యాణ్‌కు అభినందనలు

స్వీట్లు పంచిపెడుతున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కూటమి అభ్యర్థులు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినందుకు, పుత్తూరు జనసేన నాయకులు కే రమేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక కార్వేట నగరం రోడ్డు కూడలిలో అభినందనలు తెలిపి బుధవా రం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరెన్నో పద వులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన మహిళలు పాల్గొన్నారు.

నీట్ ఫలితాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి : ఎన్‌ఎస్‌యుఐ

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ స్థాయిలో ఎంబిబిఎస్ అర్హత పరీక్ష నీట్ పరీక్షా ఫలితాల అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత తేజ డిమాండ్ చేశారు. ఎన్‌ఎస్‌యుఐ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ ఆధ్వర్యంలో స్థానిక తిరుపతి పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ ఎదుట 'నీట్ పరీక్షని రద్దు చేసి , మరొక్కసారి నిర్వహించాలని, నీట్ పరీక్షా ఫలితాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ నెల 4న విడుదల చేసిన నీట్ పరీక్ష ఫలితాలలో అనేక అవకతవకలు జరిగాయని ఆరోపించారు. వీటిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. నీట్‌ను రద్దు చేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండు చేశారు.

IN THE COURT OF THE I ST ADDL. DISTRICT JUDGE OF CHITTOOR
I.A.No. 23 of 2023
O.S.No. 4 / 2014

Between
1.Jagarlamudi Hemalatha,W/o Late Jagarlamudi Raghuram Naidu, aged about 34 years, Hindu,House Wife
2.Minor Jagarlamudi Harini D/o Late Jagarlamudi Raghuram Naidu, aged about 11 years,Hindu ,Student represented by her mother and natural Guardian Jagarlamudi Hemalatha
Both the petitioners/plaintiffs are residing at door no.4/6/28/A,Reservoir Colony, Tirupathi, Chittoor District ....**Petitioners/ Plaintiffs**
And
1.Jagarlamudi Anandha Naidu,S/o Jagarlamudi Doraswamy Naidu,aged about 65 years, Hindu ,Business and cultivation(Died)
2.Jagarlamudi Kamalamma,W/o Jagarlamudi Ananda Naidu,aged about 70 years, Hindu, house wife(died)
3.Jagarlamudi Bhanuprakash Naidu, S/o Jagarlamudi Ananda Naidu,aged about 49 years,Hindu,Cultivation and business,
4.Jagarmudi Lokanadha Naidu, S/o Jagarlamudi Anand Naidu ,aged about 39 years, Hindu,cutivation and business(died)
....**Respondents/Defendatns**

NOTICE TO RESPONDENT NO.3

Take notice that you the Resondent No.3 in **I.A.No.23 of 2023** in **O.S.No.4/2014** that the above is posted for your appearance on **18-06-2024 at 10.30 A.M,** you may appear either in person or by an advocate before the above Honourable Court,otherwise the matter will be decided in your absence on the material available on record.

S.SANKAR NAIDU, M.Com,LLB
Advocate,Naidu Buildings,Chittoor